# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – పాఠశాల విద్య
# రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ
# అభ్యసన ఫలితాలు

**తరగతి : 4** **విషయం : సైన్స్**

## విషయావగాహన

* సమీప పరిసరాల్లోని పూలు, వేళ్ళు, వివిధ రకాల పళ్ళ, రంగు, ఆకారం, వాసన, వంటి సాధారణ లక్షణాలను గుర్తిస్తారు.
* పక్షులు, జంతువుల ముక్కు / దంతాలు, గోళ్ళు, చెవులు, రోమాలు, గూళ్ళు / ఆశ్రయాలు వగైరాల విభిన్న లక్షణాలను గుర్తిస్తారు. ఒక విస్తృత కుటుంబంలోని సభ్యులతో తన సంబంధాన్ని, ఇతర సభ్యులకుగల పరస్పర సంబంధాన్ని గుర్తిస్తారు.
* చీమలు, తేనెటీగలు, ఏనుగులు వంటి వాటిలో మరియు పక్షులు గూళ్ళు నిర్మించే సందర్భంలో కనిపించే గుంపు ప్రవర్తనని వివరిస్తారు. పుట్టుక, వివాహం, బదిలీ వంటి సందర్భాలలో కుటుంబంలో కలిగే మార్పుల్ని విశదీకరిస్తారు.
* వ్యవసాయం, నిర్మాణ పని, కళలు, చేతిపనులు వంటి వివిధ రకాలైన నైపుణ్యంగల పనులను వర్ణిస్తారు.
* రోజువారీ అవసరాలైన ఆహారం, నీరు, బట్టలు మొదలగు వాటిని ఉత్పత్తిచేయడం లేదా సేకరించడం, ఆవస్తువులను ఉత్పత్తి స్థానం నుండి ఇళ్ళకు తరలించడం వంటి వాటి గురించి వివరిస్తారు. ఉదా: పొలం నుండి సంతకు లేదా ఇంటికి పంటలను చేరవేయడం, నీటి వనరులైనకుంటలు, బావుల నుండి శుద్ధిచేసే ప్రదేశానికి, అక్కడి నుండి ఇంటికి తరలించే విధానాన్ని వివరిస్తారు.
* వస్తువులు, చేసే పనులకు సబంధించిన గత రీతులకు,ఇప్పుడు ఉన్న పరిస్థితికి మధ్యగల తేడాలను చెపుతారు. ఉదా: రవాణా, నగదు, ఇళ్ళ నిర్మాణం, పదార్థాలు,పనిముట్లు, వ్యవసాయ నిర్మాణ రంగాల్లో నైపుణ్యాలు.
* జంతువులు, పక్షులు, మొక్కలు, వస్తువులు వ్యర్థపదార్థాల్ని పరిశీలనాంశాల ఆధారంగా వర్గీకరిస్తారు. ఉదా: చెవులు, రోమాలు, ముక్కు నిర్మాణాలు, దంత నిర్మాణం,చర్మం యొక్క స్పర్శానుభూతి**అభ్యసన ఫలితాలు**
* పెరడు / అడవుల్లో లభించే పండ్లు, కూరగాయలు,తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు మరియు వాటి నిలువ వుండే కాలం ఆధారంగా సమూహాలుగా విభజిస్తారు. ఆహారపు విలువ, ఔషధ విలువ, అలంకరణ, ఇతర ఉపయోగాలు, పునర్వినియోగం వంటి వాటి ఆధారంగా, వాసన, రుచి పోలికలు వంటి లక్షణాల ఆధారంగా వర్గీకరిస్తారు.
* కుటుంబంలో, పాఠశాలలో, నివాస ప్రాంతంలో తాను గమనించిన లేదా పొందిన అనుభవాలపై అభిప్రాయాలను వ్యక్తంచేస్తారు. ఉదా: నిర్ణయాలు తీసుకోవడం, సమస్యా పరిష్కారంలోని మూస పద్ధతులు, కుల వివక్షత చూపే ఆచారాలు, నీరు / మధ్యాహ్న భోజనం/ సహపంక్తి భోజనం/ బాలల హక్కులు పాఠశాలలో బాలల్ని వేధించడం, శిక్షలు, శ్రమ తదితరాలు.

## ప్రశ్నించడం-పరికల్పనలు చేయడం

* వస్తువుల ధర్మాలకు, దృగ్విషయాలకు గల కారణాలను ఊహిస్తారు. దూరం, భారం,సమయం, కాలపరిమితి వంటి ప్రాదేశిక పరిమాణాలను స్థానిక మరియు ఆధునిక ప్రమాణాలలో అంచనా వేస్తారు.ఉదా: కిలో, గజం, పావు మొదలైనవి.

## ప్రయోగాలు – క్షేత్రపరిశీలనలు

సామాన్య పరికరాలు, అమరికల సహాయంతో కార్యకారణ సంబంధాలను గమనించి రుజువుచేస్తారు. ఉదా: ఆవిరి అవడం, పరివర్తనం, కరగడం, గ్రహించడం మొదలైనవి. ప్రదేశాల విషయంలో దూరం / దగ్గర, వస్తువుల విషయంలో పరిమాణంలో ఎక్కువ / తక్కువ, పూలు, పళ్ళు, కూరగాయల విషయంలో నిలువ కాలం అనే విషయాల్ని నిర్ధారిస్తారు.

## సమాచార నైపుణ్యాలు – ప్రాజెక్టు పనులు

* తన పరిశీలనలు / అనుభవాలు / వస్తువుల గురించిన సమాచారం / కృత్యం / దృగ్విషయాలు మరియు జాతరలు, పండుగలు, చారిత్రక ప్రదేశాలను చూసినప్పుడు గడించిన అనుభవాలను నమోదుచేస్తారు. వివిధ దృగ్విషయాలలో / కృత్యాలలో ఉన్న నిర్ధిష్టమైన రీతుల్ని గమనిస్తారు.

## బొమ్మలు గీయడం, నమూనాలు చేయడం ద్వారా భావ ప్రసారం

* వస్తువులు, ప్రదేశాలకు మార్గదర్శనం చేసే సూచికలు,గుర్తులు, సంకేతాలను పట చిత్రాల సహాయంతో పాఠశాల లేదా ఇంటి పరిసరాలలోని కొండగుర్తులను గుర్తిస్తారు.
* స్థానికంగా లభించే వ్యర్థపదార్థాలను ఉపయోగించి కళారూపాలు, డిజైన్‌లు, నమూనాలు, రంగోళీలు, ప్రచార ఫలకాలు, ఆల్బమ్‌లు మరియు చిత్రాలను తయారు చేస్తారు.

## ప్రశంస, నిజజీవిత వినియోగం

* సంజ్ఞా ఫలకాలు, పోస్టర్లు, నోట్లు లేదా నాణాల రూపంలోని కరెన్సీ, రైల్వే టికెట్ లేదా టైమ్‌టేబుల్‌పై ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకుంటారు.
* శుభ్రతను పాటించడంకోసం పరిష్కారాలు చూపుతారు. ఉదా: తక్కువ వాడడం, వాడిన వస్తువులనే మళ్ళీ వాడడం,వ్యర్థాల నుండి మళ్ళీ వస్తువులను తయారుచేసి వాడడం. మొక్కలు, జంతువుల వంటి సజీవ ప్రపంచాన్ని సంరక్షిస్తారు. పెద్దలతో, విభిన్న ప్రతిభావంతులతో సముచితంగా వ్యవహరిస్తారు. ఆహారం, నీరు, ప్రజల ఆస్తులువంటి వనరులను సామాజిక బాధ్యతతో పరిరక్షిస్తారు.

Ministry of Human Resource Development
Government of India
విద్య మా హక్కు
సర్వశిక్షా అభియాన్